LV Prasad Eye Institute

పత్రికా ప్రకటన

## విజయవాడ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో
## మొట్టమొదటి ప్రత్యేక కంటి కాన్సర్ కేంద్ర ప్రారంభం

*ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ గౌతమ్ సావంగ్ చే కేంద్ర ప్రారంభం*

**విజయవాడ, 12 నవంబర్ 2020:** విజయవాడ తాడిగడపలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 'కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం'లో ఒక సమగ్ర, ప్రత్యేక, అత్యాధునిక కంటి కాన్సర్ సౌకర్యం **'హిమ బిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్'** 2020 నవంబర్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ గౌతమ్ సావంగ్ చే ప్రారంభించబడింది. ఈ కేంద్రానికి ఆర్థిక మద్దతును అమెరికాలోని చికాగోకు చెందిన **శ్రీమతి రత్న తులసి మరియు డా బసవేశ్వర రావు యలమంచిలి** అందజేసారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నియమాలను అనుసరిస్తూ, కేంద్రంలోని సేవలలో 50% సంరక్షణలోని క్లిష్టతతో సంబంధంలేకుండా పేదవారికి ఉచితంగా అందించబడతాయి.

"కంటిలోపల మరియు చుట్టూ ఉన్న టిష్యూలలో ఏర్పడే కాన్సర్ కంటి కాన్సర్. అది దృష్టి పోగొట్టేదే కాకుండా, ప్రాణాంతకంకూడా కావచ్చు. ఇది శిశువులలో, పిల్లలలో మరియు పెద్దవారిలో రావచ్చు. త్వరితంగా గుర్తించి, సముచితంగా చికిత్స చేస్తే మనం వ్యక్తి చూపు, కన్ను మరియు ప్రాణాన్ని కాపాడగలుగుతాము. కంటి కాన్సరున్న రోగికి చికిత్స చేసేటప్పుడు ఈ మూడూ మనం సాధించడానికి ప్రయత్నించే ముఖ్యమైన లక్ష్యాలు కూడా. భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కంటి కాన్సర్ సంభావ్యత పెరుగుతున్నదని ఇటీవలి అధ్యయనాలు సూచిస్తున్నాయి. కంటి కణుతులు అరుదుగా ఉండటం మరియు కణితి నిర్వహణ యొక్క సంక్లిష్టతను బట్టి, కంటి కణుతులతో ప్రత్యేకంగా వ్యవహరించే కేంద్రాలు ప్రపంచంలో చాలా తక్కువగా ఉన్నాయి. అందువలన రోగి సంరక్షణ, పునరావాసం, విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణలపై కేంద్రీకరించే ఒక ప్రత్యేక కంటి కాన్సర్ కేంద్ర ఆవశ్యకత ఉన్నది.

ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకేచోట ఈ సేవలన్నింటినీ అందించే మొట్టమొదటి ప్రత్యేక కంటి కాన్సర్ సౌకర్యం. కేంద్ర ప్రారంభోత్సవ వేడుకలో మాతో పాలుపంచుకుంటున్నందుకు శ్రీ గౌతమ్ సావంగ్ గారికి మరియు తమ ఉదార మద్దతుకు శ్రీమతి రత్న తులసి మరియు డా బసవేశ్వర రావు యలమంచిలి గార్లకు మేము ఎంతో ఋణపడి ఉన్నాము," అన్నారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞానం సంస్థ, విజయవాడలో ఆక్యులర్ ఆంకాలజిస్ట్ డా అనసూవ కపూర్.

**కంటి కాన్సరులో వివిధ రకాలు:**

- కనురెప్ప కణుతులు – కనురెప్ప లేదా కనుబొమ్మ ప్రాంతంలో వచ్చేవి
- కార్నియల్ మరియు కంజంక్టివియల్ కణుతులు – కంటి ఉపరితలంపై వచ్చేవి
- ఆర్బిటల్ కణుతులు – కంటి వెనుక వచ్చి, కంటిని ముందుకు తోసేవి
- ఇంట్రాఆక్యులర్ కణుతులు – కంటిలోపల వచ్చేవి

**కీలక కేంద్రీకరణ స్థానాలు:**

- వైద్య సంరక్షణ: హిమ బిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్ అత్యంత ఆధునిక చికిత్సా నిబంధనలతో సాధ్యమయినంత ఉత్తమ ఫలితాలను సాధించడానికి కంటి కాన్సర్ కేసుల మొత్తం శ్రేణులకు చికిత్స అందిస్తుంది. అందుబాటులో ఉండే వివిధ చికిత్సలలో వివిధ రకాల కెమోథెరపీలు (మందుచుక్కలు, ఇంట్రావీనస్, ఇంట్రాఆక్యులర్), అతి స్వల్ప గాయంచేసే ఆర్బిటల్ శస్త్రచికిత్స, కణితిని సాధ్యమయినంత లేదా పూర్తిగా తొలగించే శస్త్రచికిత్సలు, వివిధ ఫోకల్ చికిత్సలు (డయోడె లేజర్, ట్రాన్స్ ప్యూపిలరీ థర్మోథెరపీ, ఎన్డి-యాగ్ లేజర్, ఫ్రీజింగ్ క్రయోథెరపీ వంటివి)
- పరిశోధన: ఈ సంస్థ పరిధిలో కంటి కాన్సర్ వివిధ స్థానాలలో పరిశోధన జరుగుతుంది.
- విద్య: కంటి కాన్సరుల చికిత్సలో ఆఫ్థల్మాలజిస్టులకు శిక్షణ ఇవ్వబడుతుంది. విద్యా సంబంధిత వెబినార్లు, ఫోరం సమావేశాలు, శస్త్రచికిత్స శిక్షణా వర్క్ షాపులుకూడా నిర్వహించబడతాయి.
- పునరావాసం: వివిధరకాల కాన్సరులవలన దృష్టి మాంద్యం లేదా అంధత్వం ఉన్న రోగులకు వారి క్రియాత్మక సామర్థ్యం పొందగల అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి నిర్ధారణ మరియు దృష్టి మాంద్య పరికరాలను సూచించడంనుంచి శిక్షణ లేదా సామాజిక, విద్య, మరియు వృత్తిపర పునరావాసం ఈ సమగ్ర సేవల పరిధిలో ఉన్నాయి.
- ఆప్థాల్మిక్ ప్రాస్థసిస్తో సౌందర్యపోషక పునరావాసం: కన్ను కోల్పోవడంవలనం సంభవించే వికృతీకరణ రోగితోపాటు కుటుంబానికికూడా గణనీయమైన మానసిక మరియు సామాజిక ఫలితాలకు కారణం కావచ్చు. కణుతులతో బాధపడుతున్న మరియు వారి ప్రాణం కాపాడటానికి కన్ను తొలగించిన రోగులకు గాయం పూర్తిగా మానిన తరువాత మా సెంటర్ ఫర్ ఐ కాన్సర్లో అంతర్భాగమయిన మా ఆక్యులరిస్ట్రీ క్లినిక్లో ఒక కృత్రిమ కంటిని అమర్చవచ్చు.
- అనుకూలవాదన: కంటి కాన్సరుకు త్వరితంగా చికిత్స చేసినప్పుడు, చూపు, కన్ను మరియు ప్రాణం రక్షించడమనే చికిత్స మూడు లక్ష్యాలనూ సాధించవచ్చు. అందువలన, నేత్ర వైద్యులు, రోగులు మరియు సాధారణ ప్రజలలో కంటి కాన్సరు వివిధ ప్రస్ఫుట లక్షణాలు మరియు వాటి సముచిత చికిత్సపట్ల అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాల నిర్వహణ ఈ కేంద్రం కార్యాచరణలో నిరంతర భాగమవుతుంది.

- వనరుల అభివృద్ధి: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 'రోగి ముందు' అనే విధానాన్ని దృష్టిలో ఉంచుకుంటూ స్థిరంగా సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను సాధించడానికి జాతీయ మరియు అంతర్జాతీయ ఆక్యులర్ ఆంకాలజిస్టులు, మెడికల్ ఆంకాలజిస్టులు, రేడియో- ఆంకాలజిస్టులు, హెమటో- ఆంకాలజిస్టులు, న్యూక్లియర్ మెడిసిన్ మరియు ఇతర నిపుణులతో భాగస్వామ్యం మరియు సహకరించడంద్వారా వనరులను అభివృద్ధిచేయడంపై కేంద్రం దృష్టి కేంద్రీకరిస్తుంది.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 20 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 196 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

**డా అనసూవ కపూర్**

**ఆక్యులర్ ఆంకాలజిస్ట్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విజయవాడ**

**మొబైల్:** +91 90003 06720

**ఈమెయిల్:** dranasuaganguly@lvpei.org

**వెబ్ సైట్:** www.lvpei.org